విలేకరులు కావలెను

ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం 5
శ్రీ సత్యసాయి
మంగళవారం 26 మే 2026



# ఎం ఎస్ ఎం ఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమం






బత్తలపల్లి, మే 25 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో "175 ఎం ఎస్ ఎం ఈ పార్క్ కార్యక్రమం ను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని బత్తలపల్లి మండలం ఈడులముష్టూరు సమీపంలో ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం పార్క్ / ఫుడ్ ఫెసిలిటేషన్ సెంటర్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ గారు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభించనున్నాయని పేర్కొన్నారు. ఎం ఎస్ ఎంపార్కుల ఏర్పాటు ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రో ఆధారిత పరిశ్రమలు, తయారీ యూనిట్లు, నిల్వ మరియు మార్కెటింగ్ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు.

యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం భూమి, మౌలిక వసతులు, విద్యుత్, నీరు, రుణ సదుపాయాలు, సబ్సిడీలు కల్పిస్తూ పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు, స్వయం ఉపాధి గ్రూపులు, నిరుద్యోగ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ పార్కుల ద్వారా ప్రాంతీయ అభివృద్ధి వేగవంతమవడంతో పాటు స్థానికంగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఏపీఐఐసీ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శివనగర్ సచివాలయంలో చోరీ ఘటన.. పరిశీలించిన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు



ధర్మవరం, మే 25 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని శివనగర్ 5వ వార్డు సచివాలయంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న చోరీ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేసింది. గుర్తుతెలియని దుండగులు సచివాలయంలోకి చొరబడి పలు పాత రికార్డులు, ముఖ్యమైన పత్రాలను కాల్చివేయడం కలకలం రేపింది. ఘటన విషయం తెలిసిన వెంటనే మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. సచివాలయంలో జరిగిన నష్టం, కాలిపోయిన పత్రాలు, రికార్డుల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన హరీష్ బాబు సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన ప్రభుత్వ రికార్డులు భద్రత లేకుండా ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసు అధికారులతో మాట్లాడి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, దుండగులను త్వరితగతిన గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాల్లో భద్రతా లోపాలు చోటుచేసుకోవడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. ప్రజలకు సంబంధించిన కీలక పత్రాలు, రికార్డులు భద్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సచివాలయాల వద్ద సీసీ కెమెరాలు, రాత్రి భద్రతా సిబ్బంది వంటి భద్రతా వ్యవస్థలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పారదర్శకంగా ప్రజలకు వెల్లడించాలని, ఎలాంటి అపోహలకు తావులేకుండా అధికారులు స్పష్టత ఇవ్వాలని హరీష్ బాబు కోరారు. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ఇటువంటి ఘటనలపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు

## ఉపాధి హామీ అవినీతిపై వరుస కథనాలు రాసిన విలేకరిపై దౌర్జన్యం

కణేకల్లు, మే 25 (అనంత ప్రభ)

కనేకల్ పట్టణంలో ఉపాధి హామీ పథకం అవినీతిపై వార్తలు రాసినందుకు 'మనస్సాక్షి' దినపత్రిక విలేకరిపై టీడీపీ నేత, ఫీల్డ్ అసిస్టెంట్ దౌర్జన్యానికి దిగిన ఘటన కణేకల్లు మండలంలో చోటుచేసుకుంది. 43 ఉడేగోళం గ్రామంలో జరుగుతున్న అక్రమాలపై వరుస కథనాలు రాసినందుకు టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మారుతీ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలో గత గురువారం (21-05-2026) సాయంత్రం 5:57 గంటల సమయంలో స్థానిక కానిస్టేబుల్ సూరి విలేకరికి ఫోన్ చేసి, ఎక్కడ ఉన్నావు, ఎస్సై పిలుస్తున్నారని, స్టేషన్‌కు రావాలని చెప్పారు. దానికి విలేకరి తాను 15 నిమిషాల్లో వస్తానని సమాధానమిచ్చారు. అయితే, కొద్దిసేపటికే (6:09 గంటలకు) సదరు కానిస్టేబుల్ మళ్లీ ఫోన్ చేసి, "నీవు రాకపోతే వాళ్లే నీ వద్దకు వస్తారంట" అంటూ నేతల హెచ్చరికలను విలేకరికి చేరవేశారు. కానిస్టేబుల్ ఫోన్ చేసిన కేవలం ఐదు నిమిషాల వ్యవధిలోనే, విలేకరి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద తన షాపు వద్ద ఉండగా.. ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ తన వెంట సుమారు 10 మంది గూండాలను వేసుకుని వచ్చి విలేకరిని చుట్టుముట్టి దాడులు యత్నిస్తూ, తీవ్రస్థాయిలో బెదిరింపులకు పాల్పడ్డారు. దీనిపై స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చినా సకాలంలో స్పందించలేదని బాధిత విలేకరి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో భాగమైన ప్రభుత్వ పరిపాలన విభాగం ఉపాధి హామీలో



అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారి పై నిజాలు నిర్భయంగా వరుస కథనాలు రాసిన విలేకరిపై ఇలా బహిరంగంగా దౌర్జన్యం చేసిన వారిపై కణేకల్లు మండల జర్నలిస్ట్ సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దౌర్జన్యానికి పాల్పడిన ఆకతాయిలపై సుప్రీంకోర్టు గైడ్లైన్స్ మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం తహసీల్దారుకు జర్నలిస్టులు ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో హుజెఫా, అనీల్, ప్రకాష్, అబ్దుల్ రవుఫ్, మురళీకృష్ణ, మధుసూదన్, సలీం, బాషు, సైపుల్లా, వీరేష్ పాల్గొన్నారు

## కురుగుంటలో గౌ. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కాలనీ ప్రారంభోత్సవం

అనంతపురం, మే 25 (అనంత ప్రభ)

అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కాలనీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కురుగుంట గ్రామ పొలం సర్వే నెం. 41/1లో ప్రభుత్వం మూడు వందాల రెండు పట్టాలు మంజూరు చేసిన విషయంలో గత ఐదేళ్లుగా వైసీపీ పార్టీకి చెందిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే అన్నదమ్ములు మరియు వారి అనుచరులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు, దళితులకు అనేక ఇబ్బందులుగురి కలిగించినట్లు నాయకులు ఆరోపించారు. దళితులకు న్యాయం చేయకుండా, నిరుపేదలను మోసం చేయడమే వారినైజం విధానమని విమర్శించారు.

అయితే అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ (29-10-2025న) నిర్వహించిన ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ డ మానిటరింగ్ కమిటీ సమావేశంలో భూముల సమస్యపై ప్రత్యేకంగా స్పందించి, పాత పట్టాల స్థానంలో కొత్త పట్టాలు జారీ చేయాలని అనంతపురం ఆర్డీఓ ఆడికేశవనాయుడుకు గారికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.. అనంతరం




ఆ.ర్డీ.ఓ.అది కేశవనాయుడు వేగంగా చర్యలు తీసుకోవాలని అనంతపురం రూరల్ తహసీల్దార్ రూరల్ యం. ఆర్. ఓ. మోహన్ కుమార్ గారికి సూచనలు అందించారు.

తహసీల్దార్ వేను వెంటనే ఎమ్మార్పీఎస్ సభ్యులతో సమావేశమై, అందరికీ నివాసాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వేగంగా సర్వే పనులు పూర్తి చేయించి, ఈరోజు ప్లాట్ల కొలతలు పూర్తి చేసి ప్లాట్ల ఏర్పాటు కార్యక్రమాన్ని ముగించారు.

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మొదటగా జిల్లా కలెక్టర్ఆనంద్ గారికి, గఆర్డీఓ. ఆడికేశవనాయుడు గారికి, రూరల్ తహసీల్దార్ మోహన్ కుమార్ గారికి మరియు మండల ఇంచార్జ్ సర్వేయర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## యాడికిలో ఘనంగా ముగిసిన సీనియర్ క్రికెట్ టోర్నీ






యాడికి, మే 25 (అనంత ప్రభ)

జేసీ యాడికి మండల ప్రీమియర్ లీగ్ సీనియర్ క్రికెట్ టోర్నమెంట్‌లో రాయలచెరువు జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో రాయలచెరువు, యాడికి జట్ల మధ్య ఉత్కంఠభరిత పోటీ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాయలచెరువు జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 113 పరుగులు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన యాడికి జట్టు 100 పరుగులకు ఆలౌట్ కావడంతో రాయలచెరువు జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. సోమవారం నిర్వహించిన ఫైనల్ పోటీలకు ముఖ్యఅతిథిగా యాడికి సీఐ శ్రీనివాసులు పాల్గొన్నారు. విజేతగా నిలిచిన రాయలచెరువు జట్టుకు టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ చేతుల మీదుగా విన్నర్స్ కప్‌తో పాటు రూ.30 వేల నగదు బహుమతి అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన యాడికి జట్టుకు టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు రూ.20 వేల నగదు బహుమతి మరియు రన్నరప్ ట్రోఫీ ప్రదానం చేశారు.మూడో స్థానంలో నిలిచిన హనుమాన్ స్ట్రైకర్స్ యాడికి జట్టుకు వెలిగండ్ల ఆదినారాయణ రూ.10 వేల నగదు బహుమతి అందించారు. టోర్నమెంట్‌లో బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా శ్యామ్, బెస్ట్ బౌలర్‌గా గౌస్ ఎంపిక కాగా, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు ఉప్పలపాడు గ్రామానికి చెందిన శివాకు అందజేశారు. బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు, ట్రోఫీలను విజన్ స్కూల్ విశ్వనాథ్ అందించారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన స్పాన్సర్లు దడియాల ఆదినారాయణ, గొర్తి రుద్రమ నాయుడు, వెలిగండ్ల ఆదినారాయణలను, కూల్ వాటర్ ను ఏర్పాటు చేసిన జనసేన మండల కన్వీనర్ సునీల్ కుమార్‌ను, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, రాజశేఖర్ నాయుడు, మాదాల అనిల్ ఘనంగా సన్మానించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా క్రీడాకారులకు అన్నదాన కార్యక్రమాన్ని జేసీ అభిమానులు, విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టోర్నమెంట్ నిర్వాహకులు శ్యామ్, సాయి, జాన్సన్, ప్రసన్న, రవి, రాము, సుందర్, పవన్ కుమార్‌లను పెద్దలు అభినందించి సన్మానించారు

## యాడికిలో ఘనంగా జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

యాడికి, మే 25(అనంత ప్రభ)

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ జేసీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు మాట్లాడుతూ జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. యువతకు, పార్టీ కార్యకర్తలకు ఆయన




ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, విశ్వనాథ్, బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, మేస్త్రీ చంద్ర, వెలిగండ్ల ఆదినారాయణ, రూపునేని రాజశేఖర్, రహంతుల్లా, సుభాన్, చంద్ర, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## మలేరియా నియంత్రణపై సెక్టార్ సమావేశం



యాడికి మే 25(అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన సెక్టార్ సమావేశంలో మలేరియా నివారణ చర్యలపై అధికారులు చర్చించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు హాజరై ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లకు పలు సూచనలు చేశారు.

వెక్టర్ కంట్రోల్‌కు సంబంధించిన ఐజీఆర్ఎస్ సమస్యలను సోమవారం నుంచి బుధవారం లోపల పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. అలాగే ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా అమలు చేసి, గ్రామాల్లో ప్రజలకు దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి తమకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. జ్వరం వచ్చిన ప్రతి వ్యక్తికి తప్పనిసరిగా రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఏఎన్ఎంల ఎంఎఫ్ 2 డైరీలను పరిశీలించి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో జుబేదా, పిహెచ్ఎన్ శోభకుమారి, ఫిమేల్ సూపర్వైజర్ మేరీ విజయ్ కుమారి, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పి లు తదితరులు పాల్గొన్నారు.

## జెసి పుట్టినరోజు వేడుకల్లో క్రికెట్ సందడి



యాడికి, మే 25(అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన జె.సి. యాడికి మండల ప్రీమియర్ లీగ్ జూనియర్స్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగింది. ఫైనల్ మ్యాచ్‌లో యాడికి జట్టు, రాయలచెరువు జట్ల మధ్య హోరాహోరీ పోటీ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన యాడికి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 91 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన రాయలచెరువు జట్టు 9 ఓవర్లలో 75 పరుగులకే పరిమితమై 16 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. దీంతో యాడికి జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. రన్నరప్‌గా నిలిచిన రాయలచెరువు జట్టుకు రూ.5,000 నగదు బహుమతిని గుండా ఓబులేసు మరియు లక్ష్మీనారాయణ రెడ్డి అందజేశారు. అనంతరం విజేత యాడికి జట్టుకు విన్నర్స్ కప్పును బహుకరించి అభినందనలు తెలిపారు. టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా స్వరూప్ తేజ, బెస్ట్ బౌలర్‌గా యశ్వంత్ ఎంపిక కాగా, మాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును కూడా యశ్వంత్ దక్కించుకున్నాడు. క్రికెట్ అభిమానులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొని ఆటగాళ్లను ఉత్సాహపరిచారు.


## సీఐకి ఫిర్యాదు చేసిన పాస్టర్లు, మైనార్టీ నాయకులు



యాడి,కి మే 25 (అనంత ప్రభ)

యాడికి గ్రామ పంచాయతీ పరిధిలోని కోన రోడ్డు హిందూ స్మశాన వాటిక సమీపంలో గల హోసన్నా ప్రార్థన మందిరానికి చెందిన పాస్టర్లు, క్రైస్తవులు వ్యక్తిగత ప్రార్థనలు నిర్వహిస్తుండగా కొందరు హిందువులు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బాధితులు యాడికి సీఐకి ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు వై.పి బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను సహించబోమన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో వైఎస్సార్సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ తాడపత్రి నియోజకవర్గ అధ్యక్షుడు సునీల్ కుమార్, జిల్లా సెక్రటరీ సురేష్ కుమార్, యాడికి పాస్టర్లు సాల్మన్, శేఖర్, జాకోబ్, అబ్రహమయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రంధశాంతి (షష్టబ్ధపూర్తి) మహోత్సవానికి హాజరై న బాణా నాగేశ్వర్ రెడ్డి దంపతులు



తాడిపత్రి, మే 25 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి శ్రీరాములు పేటలో నివాసం ఉంటున్న శ్రీ నిచ్చెనమెట్ల రాధాకృష్ణ ధర్మపత్ని విజయమణి వారి ఉగ్రరథశాంతి (షష్టబ్ధపూర్తి) మహోత్సవ ఆహ్వానము మేరకు అమ్మవారిశాల పక్కన జైని పెద్దరంగయ్య అచ్చమ్మ గార్ల ఏసీ కళ్యాణమండపంలో హాజరై వారికి దంపతులకు శేష వస్త్రం కప్పి శుభాకాంక్షలు తెలియజేసి ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ స్టేట్ సెక్రటరీ, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి, వాసవి దంపతులు వారితోపాటు ఆర్.టి.ఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు , ఎన్ ఎం డి ఎస్ ఎస్ గౌరవ అధ్యక్షులు కొండేకంటి నబి రసూల్ ఉన్నారు

## అనుమతి లేని చర్చి నిర్మాణము, ప్రార్థనలపై ఫిర్యాదు



యాడికి, మే 25(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డులో ఉన్న హిందూ స్మశానవాటిక ప్రాంతంలో అక్రమంగా చర్చి నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించారనే ఆరోపణలతో ఆదివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక హిందూ సంఘాల ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో కొంతమంది క్రైస్తవ మతస్తులు ఎటువంటి అధికార అనుమతులు లేకుండా అక్కడ చర్చి నిర్మాణ పనులు ప్రారంభించగా, స్థానిక హిందువులు అప్పటి తహసీల్దార్ అలెగ్జాండర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

దీనిపై విచారణ చేపట్టిన తహసీల్దార్, ఆ స్థలం హిందూ స్మశానవాటికకు చెందినదని గుర్తించి, కలెక్టర్ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టరాదని సూచిస్తూ పనులను నిలిపివేయాలని ఆదేశించినట్లు సమాచారం. అప్పటి నుండి సుమారు మూడు సంవత్సరాల పాటు అక్కడ ఎటువంటి ప్రార్థనలు లేదా మత కార్యక్రమాలు జరగలేదని స్థానికులు చెబుతున్నారు. అయితే ఇటీవల కొద్ది రోజులుగా మళ్లీ అక్కడ ప్రార్థనలు నిర్వహిస్తున్నారని, ఆదివారం సాయంత్రం తాడిపత్రి, అనంతపురం,రాయలచెరువు గుత్తి ప్రాంతాలకు చెందిన కొంతమంది క్రైస్తవులు మత ప్రచారం చేస్తున్నారని విషయం తెలుసుకున్న స్థానిక హిందువులు, కాలనీవాసులు అక్కడికి వెళ్లి అక్రమ నిర్మాణం మరియు ప్రార్థనలు నిలిపివేయాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని సమాచారం. కొంతమంది హిందువులపై దాడి జరిగిందని ఆరోపిస్తూ, ఆత్మరక్షణ కోసం ఎదురుదాడి చేయాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై జానయ్య, గురేష్, మనోహర్ తదితరులపై తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో శాంతి భద్రతలకు భంగం కలగకుండా అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సీఐ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు

## మహానాడు ను జయప్రదం చేయండి



ఆత్మకూరు,మే25 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఈ నెల 27 28 తేదీల్లో ఆత్మకూరు మండలం లో ని ఆత్మకూరు, సనప క్లస్టర్ ల లో రెండు రోజులు పాటు మహానాడు కార్యక్రమం ఉంటాది నాయకులు కార్యకర్తలు మహానాడు జయప్రదం చేయాలని మండల కన్వీనర్ శ్రీనివాసులు కోరారు. సోమవారం ఆత్మకూరులోని పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ లు ఆధ్వర్యంలో నాయకులకు కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో పసుపు సైనికులు పాల్గొని మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. ఈ నెల 27న మహానాడు ప్రారంభానికి ఆత్మకూరులో మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు క్లస్టర్ ఇన్చార్జిలు కృష్ణమోహన్ చౌదరి వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి నర్సింహ చౌదరి ఆత్మకూరు నాయకులు పిల్లల వేణుగోపాల్ కందుల ఓబుల్ పతి లక్ష్మీదేవమ్మ, అక్కులప్ప దాసు రాజా రమేష్, అదేప్ప, కో క్లస్టర్ బాలనాయక్ బాల ఉజ్జినప్ప గ్రామ కమిటీ అధ్యక్షులు బిఎల్ఏ లు, యూనిట్ ఇన్చార్జిలు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 30లోపు వివరాలు అందించాలని తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి సూచన



యాడికి, మే 25 (అనంత ప్రభ )

యాడికి మండలంలో జనగణనలో భాగంగా ఇళ్ల లెక్కింపు కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా జనగణన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటుంబాల వివరాలు సేకరిస్తున్నారని చెప్పారు. ఈ నెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన ఇళ్ల లెక్కింపు కార్యక్రమంలో ఇప్పటికే అనేక కుటుంబాల వివరాలు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా జనగణనలో నమోదు కాని కుటుంబాలు ఈ నెల 30వ తేదీ లోపు తప్పనిసరిగా యాడికి తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. పేరు, పూర్తి చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు అందజేస్తే జనగణన సిబ్బందిని ఇంటికి పంపించి నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. జనగణన ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అవసరమైన ఖచ్చితమైన సమాచారం అందుబాటులోకి వస్తుందని వివరించారు. ప్రతి కుటుంబం బాధ్యతగా జనగణనలో పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 6305646633 శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ తహసీల్దార్ కార్యాలయం యాడికి

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించాలి



శింగనమల, మే 25 (అనంత ప్రభ)

శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో 2026-27 విద్యా సంవత్సరంలో గ్రామంలో ఉపాధ్యాయులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్ మరియు శింగనమల గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం గుమ్మేపల్లి గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయుడు రవి అనంతపురం తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ఎక్కువమంది ఆసక్తిగా ముందుకు రావడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న విశ్వాసానికి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ముందుకు రావడం ఒక నిదర్శనం. నాణ్యమైన విద్య, ప్రభుత్వ వినూత్న విద్యా విధానాలతో ప్రభుత్వ బడులు పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నాయి. మీ పిల్లలను కూడా సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని విద్యార్థుల తల్లిదండ్రులకుసూచించడం జరిగింది

## 90%శాతముసబ్సిడీపై విత్తన వేరుశనగ కాయలు,పత్తివిత్తనాలు, చిరుదాన్యవిత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, రైతులకు సకాలములో అందించండి



శింగనమల, మే 25 (అనంత ప్రభ)

రైతులు భూములను దుక్కులు చేసుకొని విత్తనానికి సిద్ధమవుతున్నారు. అయితే ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో అందించే వేరుశనగ కాయలు,ప్రత్యామ్నాయవిత్తనాలుఇంతవరకు వ్యవసాయ శాఖ రైతుభరోసాకేంద్రాలు నందు సిద్ధం చేయలేదు ఖరీఫ్ ప్రారంభం అయినందున రైతు సేవా కేంద్రాలలో అన్ని రకాల విత్తనాలు 90% సబ్సిడీతో రైతులకు అందించాలన్నారు. ఎకరాకు మూడు బస్తాలు వేరుశనగ కాయలు అందించాలని. గతంలో వేరుశనగ పంట సాగు చేసి సకాలంలో వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోయారని. రైతుల దగ్గర డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని. విత్తనాలు ఎరువులు పురుగుమందులు 90% సబ్సిడీతో అందించాలని విత్తన శుద్ధి మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలి పండించిన పంటలకు మద్దతు ధర అందించడం లేదు అందువలన రైతులు నష్టపోవడం జరుగుతున్నది ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవాలి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను ధరలతో నైనా ఇచ్చి కొనుగోలు చేయాలి ,అన్నదాత-సుఖీభవక్రింద రైతులకు 20వేలురూపాయలు అందించాలని రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతుసంఘముగాడిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎండి రాముడు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు,

రైతు సంఘం నాయకులు వెంకటరెడ్డి, బండి వెంకట రాముడు, శ్రీనివాసులు, అనుమప్ప, లక్ష్మయ్య, రైతులు నరేంద్ర, పెద్దయ్య, ఓబులేసు నరసింహారెడ్డి, ముని,తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఏవో



కూడేరు, మే25 (అనంత ప్రభ)

కూడేరు మండలంలోని ఎరువులు, పురుగుమందు డీలర్లకు ఏవో కార్యాలయం నందు ఖరీఫ్ 2026 సీజన్ కు సమయతం అవడం. సోర్స్ సర్టిఫికెట్లు, స్టాక్, బిల్ బుక్ సర్టిఫికేషన్, యూరియా మొదలగు ముఖ్యమైన ఎరువుల అమ్మకాలలో చేపట్టవలసిన పలు జాగ్రత్తలు వివరించడం అయినది. రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వమని తెలపడం జరిగింది. అలాగే ప్యారాక్వాటు గడ్డి మందు అమ్మకం నిరుపేదల తదితర సూచనలు తెలుపడం జరిగినది.

## జేసీ ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం




అనంతపురం, మే 25 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణంలోని సురక్ష వృద్ధాశ్రమంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దవడుగూరు మండలం దిమ్మగుడికి చెందిన బద్రీ, మసాలా రవి కిషోర్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని పెద్దలకు భోజనాలు అందించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజల పట్ల ప్రత్యేక అభిమానం కలిగిన నాయకుడు జేసీ ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటారని, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాజకీయ పరంగా మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు ఇంకా ఎక్కువ సేవ చేసే అవకాశం రావాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, స్థానిక నాయకులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొని జేసీ ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## సమస్యల వలయంలో మండగిరి పంచాయతీ.. వెల్లాల




ఆదోని, మే 25 (అనంత ప్రభ)

ఆదోని పట్టణానికి ఆనుకుని ఉన్న మండగిరి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతి ఎస్టేట్ కాలనీలో పలు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని బీజేపీ నాయకుడు మధుసూదన శర్మ ఆరోపించారు. ఎన్నిసార్లు అధికారులకు వినతులు అందించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్పందన కార్యక్రమంలో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కె. వసుంధరకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. మండగిరి పంచాయతీలో ఆవుదూడ వంక పూడిక తీయకపోవడం, తాగునీటి స్థానంలో మురికి నీరు సరఫరా కావడం, రోడ్లు, డ్రైనేజీలు శుభ్రపరచకపోవడం వంటి సమస్యలను వినతిపత్రంలో ప్రస్తావించినట్లు చెప్పారు. సమస్యల తీవ్రతను గుర్తించిన అధికారులు అక్కడే ఉన్న డీఎల్పీఓను పిలిచి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగేష్, దుర్గాప్రసాద్, మహేష్ నాయక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి ఆదోని మున్సిపల్ వింగ్ అధ్యక్షులుగా ఎంపికైన వాల్మీకి చిన్న వీరప్పకు




ఆదోని, మే 25 (అనంత ప్రభ)

అభినందనలు తెలిపిన రాయనగర్ బుల్లెట్ ఈరన్న

ఆదోని పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు వాల్మీకి చిన్న వీరప్ప వైఎస్ఆర్సిపి ఆదోని మున్సిపల్ వింగ్ అధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల వైఎస్ఆర్సిపి రాయనగర్ బుల్లెట్ ఈరన్న హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న చిన్న వీరప్పకు ఈ పదవి రావడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేసి నాయకత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

## బక్రీదు పండుగ నేపథ్యంలో ఆదోని వన్‌టౌన్ పోలీసుల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు




ఆదోని, మే 25 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో ఈనెల 28వ తేదీన జరగనున్న బక్రీదు పండుగను పురస్కరించుకుని ఆదోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో పట్టణంలోని కీలక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వన్‌టౌన్ సీఐ తెలిపారు. సిరుగుప్ప చెక్‌పోస్ట్, ఎల్లమ్మకొండ దేవాలయం సమీపం, ఇశ్వి గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న మారెమ్మ గుడి వద్ద ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వన్‌టౌన్ పరిధిలోని మదార్సాలు, కమేలాలు, మసీదులు మరియు ప్రధాన ప్రార్థనా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. పండుగ సందర్భంగా ప్రజలు పరస్పర సహకారంతో శాంతి భద్రతలను కాపాడాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. బక్రీదు వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగేందుకు పోలీస్ శాఖ అన్ని విధాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు

## 4వ మహానాడు సందర్భంగా ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి : గడ్డా ఫక్రుద్దీన్ డిమాండ్



ఆదోని, మే 25 (అనంత ప్రభ)

ఆదోని సోమవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో టిడిపి ఏపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు గారికి భారతరత్న పురస్కారం ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 44వ మహానాడు సందర్భంగా ప్రత్యేక తీర్మానం చేసి ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని ఆయన కోరారు. ఆగస్టు 15 జాతీయ దినోత్సవం సందర్భంగా భారతరత్న పురస్కారాన్ని హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా అందజేస్తే పార్టీకి మరింత గౌరవం చేకూరుతుందని సూచించారు. ఎన్టీఆర్ ఒక చరిత్ర సృష్టించిన మహానాయకుడని, సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి కేవలం తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి దేశ రాజకీయ చరిత్రను తిరగరాసిన నాయకుడు అని కొనియాడారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం, రూ.70 పింఛన్ పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. "రోటీ, కపడా ఔర్ మకాన్" వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తలుగా ప్రారంభమైన పలువురు బలహీన వర్గాల నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా ఎదిగారని, ఇతర పార్టీల్లో చేరి ముఖ్యమంత్రి స్థాయికి కూడా ఎదిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. సామాన్య కార్యకర్తలకు అవకాశాలు ఇచ్చి నాయకులుగా తీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత ఎన్టీఆర్‌కు ఏ పురస్కారం ఇచ్చినా తక్కువేనన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. సంక్షేమ పథకాలతో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువచ్చి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. 44 సంవత్సరాలుగా లక్షలాది మందికి ఉపాధి, అభివృద్ధి కల్పించిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనని గడ్డా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు

## మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నాయకులు



ఆదోని, మే 25 (అనంత ప్రభ)

ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కొంక మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు క్లస్టర్ నెం.5 రామాంజినేయులు ఆధ్వర్యంలో కిల్చినపేట శక్తిగుడి సమీపంలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను టీడీపీ సీనియర్ నాయకులు పరిశీలించారు. కార్యక్రమ స్థలంలో వేదిక, కూర్చొనే సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, పార్కింగ్ తదితర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందే శారదా శంకర్, రంగస్వామి నాయుడు, వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చిన్నసన్న వ్యాపారస్తులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది




ఆదోని, మే 25 (అనంత ప్రభ)

వ్యాపారస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : మాన్వి దేవేంద్రప్ప

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చిన్న,సన్న వ్యాపారస్తులకు ప్రోత్సాహం అందిస్తూ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప తెలిపారు. స్వయం ఉపాధి కోసం వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి ప్రభుత్వం సబ్సిడీలతో పాటు పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఆధీనంలోని భూములను తక్కువ ధరలకు అందించి చిన్నసన్న ఇండస్ట్రీలు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ పథకాన్ని ఆదోని నియోజకవర్గంలో కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు రావాలని సూచించారు. ఆదోని వ్యాపార పరంగా మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, ఇక్కడ ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్న నేపథ్యంలో కొత్త ఇండస్ట్రీలను తీసుకురావాలని ఎమ్మెల్యే పార్థసారథికి సూచించినట్లు పేర్కొన్నారు. ఇండస్ట్రీలు వస్తే రైతుల భూములకు విలువ పెరగడంతో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దొరుకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆదిత్య కృష్ణమ్మ, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, విట్టా రమేష్, రేపటి మాధవ్, కూటమి నాయకులు, ఆదోని తహసీల్దార్, అధికార బృందం పాల్గొన్నారు. ఆదోని పరిసర గ్రామాల చిన్నసన్న వ్యాపారస్తులు కూడా హాజరయ్యారు.

## పెట్రోల్ 10,రూ "డీజిల్ 8, రూ" పెంచడాన్ని నిరసిస్తూ సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో శింగనమల మండల కేంద్రంలో ఆటో కు తాళ్లు కట్టి లాగి నిరసన!



శింగనమల, మే 25 (అనంత ప్రభ)

భవిష్యత్తులో పెట్రోల్ డీజిల్ ధరలు పెరగవున్న ప్రధాని మోడీ ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్ డీజిల్ లీటర్ కి 3,రూ వరకు పెంచడం దారుణం.

పెరుగుతున్న నిత్యవసరాల ధరలతో కోట్లాది భారతీయులు మరింత ఆర్థికంగా సంక్షోభానికి నెట్టి వేయబడుతున్నారు.

ఇంధన ధరలు పెంచిన ప్రతిసారి అది పేదలు, కు ఒక పన్నుగా మారుతున్నది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే రవాణా, ఆహారం, మందులు, ముఖ్యంగా వ్యవసాయ యోత్పత్తులు సహా ప్రతి నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతుంది. ప్రతి ఇంటి బడ్జెట్ ప్రభావితం అవుతుంది. కార్పొరేట్ లాభాలను కాపాడుతున్న మోడీ ప్రభుత్వం తన వైపల్యం భారమంతా ప్రజలపై వేస్తున్నది. ఖర్చు తగ్గించాలని మోడీ చెప్తూ డీజల్,వాడొద్దు, బంగారం కొనవద్దు, అన్ని సూచనలు చేసిన మోడీ, విదేశీ పర్యటనకు వెళ్లడానికి ఆయన వేసుకున్న సూట్ కు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారు శ్వేత పత్రం విడుదల చేయాలి. భవిష్యత్తులో ఒక పూట భోజనం చేయండి, మరో పూట యోగా చేయండి అని మోడీ అంటారేమో?

కావున మోడీ తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను కూటమి ప్రభుత్వం వ్యతిరేకించి ప్రజల పక్షాన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. టిడిపి పార్టీ మద్దతుతో బిజెపి ప్రభుత్వం నడుస్తున్నందున వెంటనే చంద్రబాబు నాయుడు మోడీ డీజిల్ 8,రూ "పెట్రోల్ పై10 రూ "పెంచు నిర్ణయాన్ని వ్యతిరేకించి, పెట్రోల్, డీజిల్ తగ్గించాలని చెప్పి ప్రజల తరపున కోరాలని,

సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ద్వారా కోరుతూ మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆటో కు తాళ్లతో కట్టి లాగి నిరసన తెలపడం జరిగినది.

పాల్గొన్నవారు:- అఖిల భారత రైతు కూలి సంఘం, మండల కార్యదర్శి, లక్ష్మీ రంగయ్య, శంకరయ్య, లక్ష్మీనారాయణ, స్వర్ణగప్ప, శ్రీనివాసులు, వజ్రగిరి రామాంజనేయులు తదితరులు.







# పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు - ముప్పావు కప్పు
మినపప్పు - అర కప్పు, కొత్తిమీర తరుగు - పావు కప్పు
పచ్చిమిర్చి - ఒకటి, ఉప్పు -రుచికి సరిపడా
నీళ్లు - తగినన్ని, నూనె - డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ - పావు కప్పు, ఉల్లిపాయ - ఒకటి


తయారీ ఇలా

1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...

క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.

పెరగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

AP 4PG 26- 5- 2026 TUESDAYqxp_Layout 1 26-05-2026 06:58 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవిందనే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com